# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.09-07-2025.

**వివిద హాస్పిటల్స్ లలో పోలీసు సిబ్బంది కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లను పరిశీలించిన నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు.**

నిత్యం విధులు నిర్వహిస్తూ పని వత్తిడిలో పడి తమ ఆరోగ్యాలను నిర్లక్ష్యానికి గురిఆగుట వలన, వారికి ఆర్యోగ్య సమస్యలు తలెత్తిన నిరంతరం ఉధ్యోగంలో కష్టపడుతన్న పోలీసు అధికారులు మరియు సిబ్బంది ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరంగా మెరుగుపడి విధినిర్వహణ సమర్ధవంతంగా చేయు నిమిత్తం రాష్ట్ర డి.జి.పి. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్. జిల్లా పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలోని సిబ్బంది సంక్షేమం దృష్ట్యా జనరల్ బాడి హెల్త్ చెకప్ లను విజయవాడ నగరంలోని మేడ్ స్టార్ హాస్పిటల్, ఆంధ్రా హాస్పిటల్, కామినేని హాస్పిటల్, క్యాపిటల్ హాస్పిటల్, సెంటినీ హాస్పిటల్ మరియు హెల్ప్ హాస్పిటల్ వారితో మాట్లాడి, పోలీసు కమిషనర్ రేట్ పరిధిలో విధులు నిర్వహించు సుమారు 4000 మంది పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ( హోంగార్డులతో సహా) ప్రతి ఒక్కరికీ జనరల్ బాడి హెల్త్ చెకప్, డైయాబెటిక్ ప్రొఫైల్, కిడ్నీ ప్రొఫైల్, లిపిడ్ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్ పరీక్షలతో పాటు ప్రత్యేకంగా కార్డియాటిక్ ప్రొఫైల్ (ఈ.సి.జి.& 2D ఎకో) పరీక్షలు నిర్వహించి సంబందిత ప్రముఖ డాక్టర్ల చే వైద్య సలహాలు అంధించాలని కొరడమైనది.

ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు మరియు సిబ్బంది అంధరూ కూడా మెడికల్ చెకప్ చేసుకోవాలని ఈ వైద్యపరీక్షలలో ఏమైనా హెల్త్ ప్రాబ్లమ్స్ ఉంటే వాటిని క్లియర్ చేసుకుని ఆరోగ్యంగా విధులకు హాజరవ్వాలని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనే సదుద్దేశంతో నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు డి.సి.పి. అడ్మిన్ శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో ఏ.ఆర్.ఏ.డి.సి.పి. శ్రీ కె.కోటేశ్వర రావు గారిని నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. ప్రతి రోజూ సుమారు 250 మంది అదికారులు మరియు సిబ్బంది చొప్పున ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ వైద్య పరీక్షల నిమిత్తం ఒకొక్కరికి అయ్యే ఖర్చును పోలీసు కమిషనరేట్ ఫండ్ నుండి పైన తెలిపిన హాస్పిటల్స్ వారికి ఇవ్వడం జరుగుతుంది.

ఈ నేపధ్యంలో ఈ రోజు నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు ఇతర పోలీసు అధికారులతో కలిసి మేడ్ స్టార్ హాస్పిటల్, ఆంధ్రా హాస్పిటల్ మరియు హెల్ప్ హాస్పిటల్స్ లలో సిబ్బందికి జరుగుతున్న వైద్య పరీక్షల పనితీరును స్వయంగా పరిశీలించి హాస్పిటల్ అధికారులతో మాట్లాడి ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు సక్రమంగా జరిగే విధంగా చూడాలని కొరడమైనది.

★ ★ ★